


Dr.PRK

# పవర్

పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్ళు తప్ప




సంపుటి : 01 సంచిక : 340 | శుక్రవారం 11 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 4

## దేశంలోనే తొలిసారి ప్రభుత్వ ఉద్యోగులకు

# రూ.కోటి బీమా

### ప్రభుత్వంపై, ఉద్యోగులపై రూపాయి భారం లేదు

**12.91 లక్షల మంది ఉద్యోగులు, పెన్షనర్లకు వర్తింపు.. అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, సెప్టెంబర్ 10**

దేశంలోనే తొలిసారి ప్రభుత్వ ఉద్యోగులకు రూ.కోటి బీమా పథకం తీసుకొచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రభుత్వంపై, ఉద్యోగులపై రూపాయి భారం లేకుండా అమలు చేస్తున్నామన్నారు. 12.91 లక్షల మంది ఉద్యోగులకు, పెన్షనర్లకు వర్తిస్తుందని చెప్పారు. హెల్త్‌కార్డు పథకం కోసం ఇప్పటికే సుమారు రూ.240 కోట్ల నిధులు కేటాయించినట్లు వివరించారు. గురువారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమాద బీమా, హెల్త్ కార్డుల గురించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు భట్టి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 16 బ్యాంకులతో ఒప్పందం చేసుకుని రెగ్యులర్ ఉద్యోగులు, పెన్షనర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి బీమా కవరేజీ కల్పిస్తోందన్నారు. ఈ మేరకు 2024, జూన్ 26న ఆర్థిక శాఖ 77వ జీవో సర్క్యులర్ జారీ చేసింది. పథకం అమలు విధానం, అర్హతలు, బీమా కవరేజీ, నిబంధనలు, షరతులను అందులో పేర్కొంది.రాష్ట్రంలో మొత్తం 12,91,056 మంది ఈ పథకం పరిధిలో ఉన్నట్లు ప్రభుత్వం తెలిపింది. వీరిలో 5,18,293 మంది రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నట్లు చెప్పారు. ఇంకా 5,00,158 మంది తాత్కాలిక, ఔట్‌సోర్సింగ్, మల్టీపర్పస్ వర్కర్లు, కాంట్రాక్ట్, డైలీవేజ్, ఎన్ఆర్ఈజీఎస్, ఎంటీఎస్, సెర్ప్ తదితర సిబ్బంది ..మిగతా 2లో

## బీఆర్ఎస్ కుట్రలను

# బలంగా తిప్పికొట్టాలి

### సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10**



రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం అధ్యక్షతన సీఎల్పీ భేటీ జరిగింది. ఈ సమావేశంలో సీఎం పలు సూచనలు చేశారు. ల "వెయ్యి రోజుల పాలనను ప్రజలకు వివరించాలని అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నాం. సభ జరగనివ్వకుండా ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ కుట్ర చేసింది. ఆ పార్టీకి అధికారం పోయినా అహంకారం పోలేదు. పోలీసులు, ప్రజాప్రతినిధులను దూషించి సభను సజావుగా జరగకుండా చేశారు. మహిళా అధికారుల ముందు టీషర్టులు విప్పి ఇబ్బంది కలిగించారు. స్పీకర్‌ను అత్యంత అభ్యంతరకరంగా దూషించారు. ప్రతిపక్షం కుట్రలను బలంగా తిప్పికొట్టాలి. ప్రభుత్వంపై జరిగిన కుట్రను ప్రజల్లోకి తీసుకెళ్లిన వారిని అభినందిస్తున్నా. ఎమ్మెల్యేలు సభకు హాజరై చర్చల్లో పాల్గొనాలి" అని రేవంత్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

## సీఎం రేవంత్ రెడ్డి గారిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం

**– కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలి**

**: డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



**హనుమకొండ, సెప్టెంబర్ 10, పవర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారిపై, బయట కూడా కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.మాజీ మంత్రులుగా రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య సంప్రదాయాలను గౌరవించి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఆయన హెచ్చరించారు. కేసీఆర్ కుటుంబం గతంలో పాటించిన రాజకీయ భాష, పద్ధతులనే అనుసరిస్తూ రాష్ట్రంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఇకనైనా కేటీఆర్, హరీశ్ రావు తమ ప్రవర్తనను మార్చుకుని హుందాగా మాట్లాడాలి. లేదంటే కాంగ్రెస్ శ్రేణులు ప్రజాస్వామ్య పద్ధతిలో గట్టిగా బదులిస్తాయి అని డాక్టర్ రామకృష్ణ మండిపడ్డారు.

## తుమ్మల నాగేశ్వరరావు పనితీరు, వ్యక్తిత్వంపై బీజేపీ ఎమ్మెల్యేల ప్రశంసలు

వివరాలు 2 లో..



- ఇతర పార్టీల వారికి కూడా మంచి చేసే నాయకుడు తుమ్మల అన్న పాయల్ శంకర్, రాకేశ్ రెడ్డి
- తుమ్మల అత్యంత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారని ప్రశంస
- ఏ సమస్యపై ఫోన్ చేసినా వెంటనే స్పందిస్తారని కితాబు



## సెక్రటేరియట్‌లోనే లంచం

**ఏసీబీ చేతికి చిక్కిన ఉద్యోగి**

**సీఎంఆర్ఎఫ్ చెక్కు కోసం లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు**

**బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి ఏసీబీ అధికారులు**

**సచివాలయ దేవాలయం వద్ద డబ్బులు తీసుకుంటుండగా పట్టివేత**

**లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు**

2లో..

## కేటీఆర్, హరీశ్ రావుపై

# లైంగిక వేధింపుల కేసు

**మహిళా పోలీసులతో దురుసు ప్రవర్తన ఆరోపణలపై బీఆర్ఎస్ నేతలపై లైంగిక వేధింపుల కేసు**

**కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై ఎఫ్ఐఆర్**

**అసెంబ్లీ వద్ద చొక్కాలు విప్పి ఇబ్బంది పెట్టారని మహిళా కానిస్టేబుల్ ఫిర్యాదు**

**భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసిన సైఫాబాద్ పోలీసులు**

**హైదరాబాద్, సెప్టెంబర్**

తెలంగాణ అసెంబ్లీ వద్ద విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీసులతో దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి టి. హరీశ్‌రావు సహా నలుగురు నేతలపై పోలీసులు లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. ఓ మహిళా కానిస్టేబుల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైఫాబాద్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గేట్ నెం.3 వద్ద మహిళా కానిస్టేబుళ్లు భద్రతా విధుల్లో ఉన్నారు. ఆ సమయంలో రాజకీయ నినాదాలున్న నల్ల టీ-షర్టులు ధరించి, ప్లకార్డులతో కేటీఆర్, ..మిగతా 2లో




## గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి

# హైడ్రా వ్యతిరేకం కాదు

### హైడ్రా చీఫ్ రంగనాథ్

**సున్నితమైన చెరువుల వద్ద మాత్రమే ఆంక్షలు అమలులో ఉన్నాయని వెల్లడి**

**అన్ని చెరువులు, జలాశయాల్లో నిమజ్జనాలు యథావిధిగా సాగుతాయని స్పష్టీకరణ**



**హైదరాబాద్, సెప్టెంబర్ 10**

హైదరాబాద్ మహానగరంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలు, వ్యతిరేక ప్రచారాలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. చెరువుల్లో గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి హైడ్రా ఎప్పుడూ వ్యతిరేకం కాదని, తాము పునరుద్ధరణ పనులు చేపడుతున్న చెరువుల వద్ద నిమజ్జనాలకు ఎలాంటి ఆంక్షలు ..మిగతా 2లో

## సురక్షిత, శాంతియుత, సుస్థిర

# అంతరిక్ష వ్యవస్థకు భారత్ మద్దతు



**అంతరిక్షం అందరిదీ.. బాధ్యత కూడా సమష్టిగా ఉండాలి: ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10**

అంతరిక్ష రంగంలో భారత్ వైఖరిని మరోసారి స్పష్టం చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. సురక్షితమైన, భద్రమైన, సుస్థిరమైన అంతరిక్ష వ్యవస్థకు భారత్ మద్దతు ..మిగతా 2లో

## చైనా పోర్టులో

# ఘోర ప్రమాదం

**20 మంది మృతి**

2లో..



# దేశంలోనే తొలిసారి ప్రభుత్వ ఉద్యోగులకు రూ.కోటి బీమా

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్నారు. 2,72,600 మంది పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లు ఉన్నారని అన్నారు.

**జూన్ 25 నుంచి..**

ఉద్యోగుల కోసం రూ.కోటి బీమా పథకానికి తొలుత సింగరేణి కాలరీస్‌లో శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. అనంతరం విద్యుత్ శాఖ పరిధిలోని డిస్కమ్‌లు, ఇతర సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పథకాన్ని విస్తరించినట్లు చెప్పారు. చివరగా రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులందరికీ వర్తించేలా విస్తరించినట్లు పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులకు 2024 ఫిబ్రవరిలో, ఇంధన శాఖ ఉద్యోగులకు 2025లో, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ 2026 జూన్ 25 నుంచి పథకం వర్తించేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్న బ్యాంకులతో ప్రభుత్వం చర్చలు జరిపి ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగుల జీతాలు తమ బ్యాంకుల ద్వారా జమ అవుతున్నందున, బ్యాంకులకు వ్యాపార పరంగా ప్రయోజనం కలుగుతున్న నేపథ్యంలో బీమా పథకానికి బ్యాంకులే సహకరించేలా ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు. దీంతో ప్రభుత్వంపై, ఉద్యోగులపై ఎలాంటి ప్రీమియం భారం లేకుండా పథకం అమలవుతోందన్నారు.

**ఇప్పటికే క్లెయిమ్‌ల పరిష్కారం**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి ఇప్పటివరకు



33 క్లెయిమ్‌లు వచ్చాయన్నారు. అందులో 24 క్లెయిమ్‌లను పరిష్కరించినట్లు ప్రకటించారు. విద్యుత్ శాఖకు చెందిన ఎస్పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్, టీజీ జెన్‌కో, ట్రాన్స్‌కో పరిధిలో 15 క్లెయిమ్‌లు రాగా, అన్నింటినీ పరిష్కరించినట్లు చెప్పారు. ఈ విభాగంలో రూ.15 కోట్లకు పైగా చెల్లింపులు జరిగినట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా సింగరేణి కాలరీస్‌లో 50 క్లెయిమ్‌లు రాగా అన్నింటిని పరిష్కరించినట్లు తెలిపారు.

**ఉద్యోగులకు రూ.1.20 కోట్లు**

ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగి కుటుంబానికి రూ.కోటి బీమాతో పాటు ఇతర ప్రయోజనాలు కలిపి రూ.1.20 కోట్ల వరకు ప్రయోజనం అందేలా చర్యలు తీసుకున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. విమాన ప్రయాణ సమయంలో ప్రమాదం జరిగితే రూ.2 కోట్ల వరకు బీమా ప్రయోజనం కల్పిస్తున్నట్లు వెల్లడించించారు. సహజ మరణానికి రూ.10 లక్షల వరకు ప్రయోజనం కల్పించే వెసులుబాటు కూడా ఉన్నట్లు చెప్పారు.

**కేంద్రం, ఇతర రాష్ట్రాలు అధ్యయనం**

తెలంగాణలో ప్రారంభించిన ప్రమాద బీమా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అధ్యయనం చేసిందని ఉప ముఖ్యమంత్రి సభకు చెప్పారు. ఇతర రాష్ట్రాలు సైతం తెలంగాణలో అమలు చేస్తున్న ఈ బీమా విధానాన్ని పరిశీలించేందుకు ఆసక్తి చూపుతున్నాయని చెప్పారు. తమిళనాడు కూడా ఈ తరహా పథకాన్ని అమలు చేసినట్లు ఆయన వెల్లడించారు.

**ఉద్యోగులకు హెల్త్‌కార్డు**

బీమా పథకంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల కోసం హెల్త్‌కార్డు పథకాన్ని కూడా తీసుకొచ్చినట్లు డిప్యూటీ సీఎం చెప్పారు. దశాబ్దాలుగా ఉద్యోగ సంఘాలు కోరుతున్న క్యాష్‌లెస్ వైద్య సేవల కలను ప్రభుత్వం సాకారం చేసిందని ఆయన చెప్పారు. ఉద్యోగులు, వారి సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సంబంధిత ముఖ్య కార్యదర్శులతో కమిటీ ఏర్పాటు చేసి చర్చల అనంతరం హెల్త్‌కార్డుల విధానాన్ని ఖరారు చేసినట్లు వివరించారు. క్యాష్‌లెస్ వైద్యం, సీజీహెచ్‌ఎస్ ప్యాకేజీ వంటి సదుపాయాలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆయన చెప్పారు. ఉద్యోగుల సంక్షేమానికి బీమా, ఆరోగ్య భద్రతకు హెల్త్‌కార్డు, రెండు పథకాలూ ఉద్యోగ కుటుంబాలకు ఆర్థిక, వైద్య భరోసా కల్పించేలా రూపొందించామని భట్టి విక్రమార్క శాసనసభకు చెప్పారు.

## చైనా పోర్టులో ఘోర ప్రమాదం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10**

చైనా పోర్టులో కార్గో నౌకలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో నౌకలోని 20మంది స్పాట్ లోనే మరణించారు. ప్రమాదం జరిగిన నౌక లైబీరియా జెండాతో ఉన్న ఓషియన్ మెలోడీ నౌకగా గుర్తించారు. ఈ నౌకను మరమ్మత్తుల కోసం పోర్టులో నిలిపివేసినట్టు అధికారులు చెబుతున్నారు. ఉదయం 11.15గంటల ప్రాంతంలో ఈ అగ్నిప్రమాదం జరిగినట్టు తెలిపారు. అగ్ని ప్రమాదానికి గల కారణాలు, మరణాలకు దారి తీసిన పరిస్థితులపై ఏజెన్సీ మొదట్లో వివరాలను వెల్లడించలేదు. మరోవైపు మరణాలపై కూడా ఇంకా పూర్తి వివరాలు వెల్లడించలేదు. బోటులో మరికొందరు చిక్కుకుపోయి ఉండవచ్చని, లేదా గల్లంతై ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రమాదంపై స్పందించిన చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ గల్లంతైన వారి కోసం తక్షణమే గాలించాలని నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. ప్రస్తుతం ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి
# హైడ్రా వ్యతిరేకం కాదు

**మొదటి పేజీ తరువాయి...**

విధించలేదని ఆయన ఫుల్ క్లారిటీ ఇచ్చారు. అసత్య ప్రచారాలను ప్రజలు, ఉత్సవ నిర్వాహకులు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నోటిఫై చేసిన నాలుగైదు సున్నితమైన చెరువుల వద్ద మాత్రమే ఆంక్షలు అమలులో ఉన్నాయని తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా బయో డైవర్సిటీగా గుర్తించిన అమీన్‌పూర్ చెరువు, నేచురల్ వెట్‌ల్యాండ్‌గా రక్షణ పొందిన కాప్రా చెరువులు ఇందులో ఉన్నాయని గుర్తుచేశారు. కాప్రా చెరువులో ప్రస్తుతం నీరు లేనందున అక్కడ ఎవరూ సమస్యలు సృష్టించవద్దని కోరారు.నగరంలోని మిగిలిన అన్ని చెరువులు, జలాశయాల్లో వినాయక నిమజ్జనాలు ఎప్పటిలాగే యథావిధిగా సాగుతాయని స్పష్టం చేశారు. ప్రధాన నీటి వనరులు, చెరువుల పర్యావరణం దెబ్బతినకుండా ఉండేందుకు, భక్తులు, ఉత్సవ కమిటీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు విస్తృతంగా 'బేబీ పాండ్స్' ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.హైడ్రా సుందరీకరిస్తున్న చెరువుల వద్ద ఎటువంటి నిషేధాలు లేవని, వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, పర్యావరణ హితంగా నిర్వహించుకునేలా భాగ్యనగర ప్రజలు, ఉత్సవ సమితి ప్రతినిధులు సహకరించాలని కోరారు.

## జాతీయ వేదికపై జలమండలి ఉత్తమ విధానాల ప్రజెంటేషన్

**పట్టణ నీటి భద్రతలో హైదరాబాద్ అనుభవాలను వివరించిన జేఎండీ మయాంక్ మిట్టల్**




**హైదరాబాద్, సెప్టెంబర్ 10**

పట్టణ నీటి భద్రత, మురుగునీటి నిర్వహణలో హైదరాబాద్ జలమండలి అమలు చేస్తున్న ఉత్తమ విధానాలు, పరివర్తనాత్మక కార్యక్రమాలను జలమండలి జేఎండీ మయాంక్ మిట్టల్ జాతీయ వేదికపై వివరించారు.సెప్టెంబర్ 9న ముంబైలోని బాంబే ప్రదర్శన కేంద్రంలో ప్రారంభమైన ఐఎఫ్‌ఏటీ ఇండియా--2026 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. "ఒకే నీరు -- ఒకే నగరం -- ఒకే భవిష్యత్తు: వికసిత్ భారత్--2047 కోసం పట్టణ నీటి నిర్వహణకు పునరాలోచన" అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా జరిగిన "మెగా సిటీస్ వాటర్ అలయన్స్: పట్టణ నీటి భద్రతలో భారతీయ నాయకత్వం" ప్రత్యేక సమావేశంలో జలమండలి ఉత్తమ విధానాలు, వినూత్న కార్యక్రమాలపై మయాంక్ మిట్టల్ వివరణాత్మక సమర్పణ చేశారు.హైదరాబాద్ నగరంలో నీటి భద్రత, తాగునీటి సరఫరా బలోపేతం, మురుగునీటి శుద్ధి, శుద్ధి చేసిన నీటి పునర్వినియోగం, భూగర్భ జలాలు--వర్షపు నీటి సంరక్షణ, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల విస్తరణ కోసం జలమండలి చేపడుతున్న చర్యలను వివరించారు.కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన మెగా సిటీస్ వాటర్ అలయన్స్ (మహానగరాల జల కూటమి) లో హైదరాబాద్ సభ్య నగరంగా ఉంది. సుస్థిర నీటి నిర్వహణ, తాగునీటి సరఫరా విస్తరణ, మురుగునీటి శుద్ధి సామర్థ్యం పెంపు, వాతావరణ మార్పులను తట్టుకునే పట్టణ నీటి వ్యవస్థల అభివృద్ధి ఈ కూటమి ప్రధాన లక్ష్యాలు.

## రోడ్డు ప్రమాదంలో ఇన్ ఛార్జ్ ఏఈఓ నీలది శ్రీకాంత్ మృతి

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10**



జోగులాంబ గద్వాల జిల్లా అయిజకు చెందిన నీలద్ది శ్రీకాంత్ (48) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొం దుతూ మృతి చెందారు. అయిజ పట్టణానికి చెందిన ఈయన (అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజర్) లో పనిచేస్తున్నారు. ప్రస్తు తం ఉండవల్లి మండలం కంచుపాడు గ్రామ ఇన్ ఛార్జ్ ఏఈఓగా విధులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం విధులు ముగించుకుని సాయంత్రం తన ద్విచక్రవాహనంపై అయిజకు భారత్ మాల రోడ్డు మీదుగా తిరిగి వస్తుండగ వెంకటాపూర్ సమీపంలో ద్విచక్రవాహనం అదుపు తప్పటంతో తీవ్రగాయాలు కావటం జరిగింది. చికిత్స నిమిత్తం కర్నూల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం చనిపోయారు.. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రేమ పెళ్లి ఇష్టం లేక యువకుడి ఇల్లు ధ్వంసం

**రేపల్లె గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం.. జేసీబీతో ఇల్లు ధ్వంసం**

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10**



ప్రేమ పెళ్లిని అంగీకరించని యువతి కుటుంబ సభ్యులు ప్రియుడి ఇంటిపై దాడి చేశారు. జేసీబీతో ఇంటిని నేలమట్టం చేశారు. ఈ ఘటన గురువారం గద్వాల మండలం రేపల్లె గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలోకి వెళ్లితే గద్వాల మండలం రేపల్లె గ్రామానికి చెందిన రంగముని, అదే గ్రామానికి చెందిన మహేశ్వరి ఇద్దరు ప్రేమించుకున్నారు. ఇటీవల కుటుంబ సభ్యులకు చెప్పకుండా హైదరాబాద్‌లో వారు ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరి పెళ్లి విషయం గురువారం గద్వాల మండలం రేపల్లి గ్రామంలో నివసిస్తున్న మహేశ్వరీ కుటుంబ సభ్యులకు తెలియడంతో ఆగ్రహానికి గురయ్యారు. గురువారం రంగముని ఇంటిని జేసీబీతో పూర్తిగా కూల్చివేసి ధ్వంసం చేశారు. ఈ దాడితో బెంబేలెత్తిపోయిన బాధిత కుటుంబ సభ్యులు గద్వాల పోలీసులను ఆశ్రయించారు. రంగముని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటన అనంతరం గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా, ఉద్రిక్తతలు తలెత్తకుండా గద్వాల సీఐ టి.శ్రీను, ఎస్ఐ శ్రీకాంత్, కళ్యాణ్ కుమార్ , పోలీసులు గస్తీ ఏర్పాటు చేశారు. ఇది ఇలా ఉండగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రంగమునితో, బీసి సామాజిక వర్గానికి చెందిన మహేశ్వరీ ని కులాంతర వివాహం చేసుకున్నాడనే కారణంతో జీర్ణించుకోలేక యువకుడి ఇల్లుము ధ్వంసం చేశారని గ్రామస్తులు ఆరోపించారు.

## తుమ్మల నాగేశ్వరరావు పనితీరు, వ్యక్తిత్వంపై బీజేపీ ఎమ్మెల్యేల ప్రశంసలు

**హైదరాబాద్, పవర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా సేవలు అందిస్తున్న తుమ్మల నాగేశ్వరరావు పనితీరుపై బీజేపీ శాసనసభ్యులు పాయల్ శంకర్, రాకేశ్ రెడ్డి ప్రశంసల వర్షం కురిపించారు. పార్టీలు వేరైనా ప్రజలకు మంచి చేసే నాయకుడిని, వారి నిబద్ధతను గుర్తించి మెచ్చుకోవడంలో తప్పులేదని వారు స్పష్టం చేశారు. "మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు అత్యంత బాధ్యతాయుతంగా పని చేస్తున్నారు. ప్రజాప్రతినిధులుగా మేము కూడా ఇంతటి ఓపిక, జవాబుదారీతనం ఉన్న మంత్రిని గతంలో చూడలేదు" అని వ్యాఖ్యానించారు.ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ఏ సమస్యపై ఫోన్ చేసినా మంత్రి తుమ్మల వెంటనే స్పందిస్తారని... ఆదివారాలు లేదా సెలవు రోజుల్లో కూడా ప్రజా సమస్యలపై అందుబాటులో ఉంటారని తెలిపారు. సమీక్షలు లేదా పనుల్లో ఉండి ఫోన్ తీయలేకపోయినా, వీలైనంత త్వరగా తిరిగి ఆయనే కాల్ చేసి మాట్లాడతారని చెప్పారు.ప్రజలు లేదా నియోజకవర్గాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళితే ఎంతో ఓపికతో విని, ఆ సమస్య పూర్తయ్యే వరకు అధికారులతో స్వయంగా మాట్లాడతారని పేర్కొన్నారు. పని ఏ దశలో ఉందో, ఎప్పుడు పరిష్కారమవుతుందో కూడా మళ్లీ తిరిగి ఫోన్ చేసి అప్‌డేట్ ఇవ్వడం ఆయన ప్రత్యేకత అని కొనియాడారు. శాసనసభకు కొత్తగా ఎన్నికైన సభ్యులు, తోటి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పాలనా సమర్థతను, ఓపికను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ ఎమ్మెల్యేలు సూచించారు.

# సెక్రటేరియట్‌లోనే లంచం

**ఏసీబీ చేతికి చిక్కిన ఉద్యోగి**

**సీఎంఆర్ఎఫ్ చెక్కు కోసం లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు**

**బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి ఏసీబీ అధికారులు**

**సచివాలయ దేవాలయం వద్ద డబ్బులు తీసుకుంటుండగా పట్టివేత**

**లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న ఏసీబీ అధికారులు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 10**

తెలంగాణ సచివాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) సెక్షన్‌లో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్ లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. రూ.2 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు ఇచ్చేందుకు బాధితుడి నుంచి రూ.లక్ష లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. సీఎంఆర్ఎఫ్ చెక్కు కోసం లంచం అడగడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. దీంతో అధికారులు పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. గురువారం సచివాలయ ప్రాంగణంలో నిఘా ఏర్పాటు చేశారు. సచివాలయంలోని దేవాలయం వద్ద బాధితుడి నుంచి డబ్బులు తీసుకుంటుండగా డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతడి నుంచి రూ.లక్ష లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత సీఎంఆర్ఎఫ్ సెక్షన్‌లోనూ ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. భారీ మొత్తంలో లంచం డిమాండ్ చేయడం వెనుక మరికొందరి పాత్ర ఉందా? అనే కోణంలోనూ దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో రెగ్యులర్ అధికారుల ప్రమేయం ఉందా? అన్నదీ ఏసీబీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## కేటీఆర్, హరీశ్ రావుపై లైంగిక వేధింపుల కేసు

**మొదటి పేజీ తరువాయి...**

హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ నేతలు అక్కడికి చేరుకున్నారు. నిబంధనల ప్రకారం అలాంటి దుస్తులు, వస్తువులకు అనుమతి లేదని పోలీసులు చెప్పగా, బీఆర్ఎస్ నేతలు దుర్భాషలాడారని మహిళా కానిస్టేబుల్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. హరీశ్‌రావు, కేటీఆర్ తమను అవమానకర రీతిలో దూషించారని ఆమె తెలిపారు. హరీశ్‌రావు తన టీ-షర్టును విప్పి ఓ పోలీసు అధికారిపైకి విసిరి, మహిళా సిబ్బంది ముందే అర్ధనగ్నంగా నిలబడ్డారని ఆరోపించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కూడా అదే విధంగా ప్రవర్తించి, తమకు తీవ్ర ఇబ్బంది కలిగించారని ఫిర్యాదులో వివరించారు. ఆమె ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దాడి, ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం వంటి భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## సురక్షిత, శాంతియుత, సుస్థిర
# అంతరిక్ష వ్యవస్థకు భారత్ మద్దతు

**మొదటి పేజీ తరువాయి...**

ఇస్తుందని తెలిపారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా అంతరిక్ష కార్యకలాపాలు కొనసాగాలని పేర్కొన్నారు. పారిస్‌లో జరుగుతున్న అంతర్జాతీయ స్పేస్ సమ్మిట్‌ను గురువారం వర్చువల్‌గా ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. అంతరిక్షం అందించే అవకాశాలకు హద్దులు లేవని, అయితే దానిపై మనందరి బాధ్యత ఉమ్మడిదేనని మోదీ పేర్కొన్నారు. భారత్ తదుపరి తరం అంతరిక్ష పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాల్లో ఫ్రాన్స్‌తో పాటు ఇతర దేశాలు భాగస్వాములు కావాలని మోదీ ఆహ్వానించారు.

'శతాబ్దాలుగా అంతరిక్షం మానవ ఊహాశక్తికి స్ఫూర్తినిచ్చింది. ఇప్పుడు అంతరిక్ష సాంకేతికత భూమిపై జీవన విధానాన్ని ప్రభావితం చేస్తోంది. వాతావరణ పరిస్థితుల అంచనా నుంచి పంటలు, సముద్రాలు, ప్రజల జీవనానికి సంబంధించిన అనేక అంశాల్లో అంతరిక్ష విజ్ఞానం కీలకంగా మారింది. అంతరిక్ష రంగంలో అవకాశాలు అపారమని, అదే సమయంలో బాధ్యత కూడా అందరిదే. కక్ష్యల్లో ఉపగ్రహాల సంఖ్య పెరుగుతున్న వేళ, సాంకేతికత మరింత శక్తిమంతంగా మారుతున్న సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. భారత్ అంతరిక్ష విధానం 'వసుధైవ కుటుంబకం' అనే భావనపై ఆధారపడి ఉంది. 'వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్' అనే స్ఫూర్తి ఇక భూగ్రహాన్ని దాటి అంతరిక్షానికి కూడా విస్తరించాలి. అంతరిక్షంలో లభించే శాస్త్రీయ సమాచారాన్ని పారదర్శకత, సమగ్రతతో మానవాళి ఉమ్మడి ప్రయోజనాలకు వినియోగించాలి' అని ప్రధాని మోదీ సూచించారు.

**రైతుల నుంచి మత్స్యకారుల వరకు ఇస్రో సేవలు**

భారత్ అంతరిక్ష ప్రయాణానికి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కేంద్రబిందువుగా ఉందని ప్రధాని తెలిపారు. అత్యుత్తమ సాంకేతిక సామర్థ్యంతో పాటు తక్కువ వ్యయంతో విజయవంతమైన మిషన్లను నిర్వహిస్తూ ఇస్రో ప్రపంచ ప్రశంసలు అందుకుందని పేర్కొన్నారు. ఇస్రో సాంకేతికతలు కేవలం అంతరిక్ష పరిశోధనలకే పరిమితం కాలేదని అన్నారు. రైతులకు వ్యవసాయ సమాచారం, మత్స్యకారులకు సముద్ర సంబంధిత సమాచారం, వాతావరణ అంచనాలు, విపత్తు నిర్వహణ, నావిగేషన్ వంటి అనేక రంగాలకు అవి ఉపయోగపడుతున్నాయని వివరించారు. భారత రాకెట్ల ద్వారా ఇప్పటివరకు 34 దేశాలకు చెందిన 430కుపైగా ఉపగ్రహాలు అంతరిక్షంలోకి వెళ్లాయని ప్రధాని తెలిపారు. ఇస్రో సాంకేతికతలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలు భారత్‌కే కాకుండా ప్రపంచ దేశాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తున్నాయని చెప్పారు.

**2035లో భారతీయ అంతరిక్ష కేంద్రం**

2035 నాటికి భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని ప్రధాని మోదీ తెలిపారు. 2040 నాటికి భారతీయుడిని చంద్రుడిపైకి పంపాలని ప్రణాళిక రూపొందించుకున్నట్లు వెల్లడించారు. అంతరిక్ష రంగంలో భారత్ సాధించే పురోగతి ప్రయోజనాలు మానవాళి మొత్తానికి చేరాలన్నదే తమ మార్గదర్శక సూత్రమని ప్రధాని స్పష్టం చేశారు. భారత్ అంతరిక్ష విజయాలను ప్రస్తావించారు ప్రధాని మోదీ. చంద్రయాన్-3 మిషన్ ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువానికి సమీప ప్రాంతంలో సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన తొలి దేశంగా భారత్ నిలిచిందని తెలిపారు. సూర్యుడిపై అధ్యయనం కోసం చేపట్టిన ఆదిత్య-ఎల్1 మిషన్ సూర్యుడి రహస్యాలను ఛేదించే దిశగా కీలక సమాచారాన్ని అందిస్తోందని పేర్కొన్నారు. గతేడాది ఓ భారతీయ వ్యోమగామి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించారని గుర్తుచేశారు.

**ప్రైవేట్ రంగానికీ పెద్దపీట**

ఇస్రోతో పాటు దేశంలోని ప్రైవేట్ అంతరిక్ష రంగం కూడా వేగంగా అభివృద్ధి చెందుతోందని మోదీ అన్నారు. వ్యాపార సంస్థల ఉత్సాహం, ఇస్రో సాంకేతిక నైపుణ్యంతో కలుస్తుండటంతో భారత అంతరిక్ష రంగంలో కొత్త శక్తి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఇస్రోకు ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న విశ్వాసం వెనుక తరతరాల భారతీయ శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణుల కఠోర శ్రమ ఉందని ప్రధాని కొనియాడారు. ఒక్కో మిషన్ విజయంతో వారు ఇస్రోకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. భారత్ అంతరిక్ష కార్యక్రమం ప్రారంభమైన 1960ల నుంచే ఫ్రాన్స్ విశ్వసనీయ భాగస్వామిగా ఉందని మోదీ తెలిపారు. భూ పరిశీలన నుంచి ఆధునిక సాంకేతికతల వరకు ఇరు దేశాల సహకారం విస్తరించిందన్నారు. శాస్త్రీయ నైపుణ్యాన్ని మానవాళి ప్రయోజనాలతో అనుసంధానిస్తూ భారత్, ఫ్రాన్స్ కలిసి పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. భారత్ తదుపరి అంతరిక్ష ప్రయాణంలో ఫ్రాన్స్‌తో పాటు ప్రపంచ దేశాలు 'సహ ప్రయాణికులు'గా మారాలని ఆహ్వానించారు.

# శాయంపేట పోచమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



రూ.90.50 లక్షల వ్యయంతో నిర్మించిన పోచమ్మ రోడ్డు ప్రారంభం

(శాయంపేట -- పవర్):

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని శాయంపేటలో గురువారం అత్యంత వైభవంగా నిర్వహించిన పోచమ్మ బోనాల వేడుకల్లో స్థానిక శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు పాల్గొని శ్రీ పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు.బోనాల వేడుకల్లో భాగంగా భక్తులు, స్థానిక ప్రజలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు, రూ.90.50 లక్షల భారీ వ్యయంతో నూతనంగా నిర్మించిన పోచమ్మ రోడ్డును రిబ్బన్ కట్ చేసి అధికారికంగా ప్రారంభించారు.రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం: స్థానిక ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న తీవ్రమైన రహదారి సమస్యకు పరిష్కారం చూపుతూ, అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో ఈ రహదారి నిర్మాణాన్ని పూర్తి చేశామని ఎమ్మెల్యే తెలిపారు.మౌలిక వసతులకు ప్రథమ పీఠం: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం, తన కార్యాలయం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా సిసి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. ఆలయ అభివృద్ధికి హామీ: ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. శాయంపేటలో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని చెబుతూ, వచ్చే ఏడాది బోనాల నాటికి పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి సుందరీకరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కుడా (ఖఖణాా) చైర్మన్ గుండు సుధారాణి, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్లు మామిండ్ల రాజు, మోహన్ రావు, డివిజన్ అధ్యక్షుడు సత్తు రమేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు రాజు, సురేష్, కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు మరియు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

### తక్కువ వర్షపాతం నేపథ్యంలో ప్రత్యామ్నాయ నీటి వసతులు.. మండపాలకు ఉచిత విద్యుత్తు!



(హనుమకొండ -- పవర్):

వినాయక చవితి, నిమజ్జన వేడుకలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ (ఞఙాఙ) మినీ హాల్‌లో జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ అధ్యక్షతన నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రత్యామ్నాయ నీటి వసతులు ఞ నిమజ్జన పాండ్లు: ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదైనందున చెరువుల్లో నీటి లభ్యత తక్కువగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ముందస్తుగా నిమజ్జన పాండ్లు ఏర్పాటు చేయాలని, నీటి నిల్వ సౌకర్యాలు పెంచాలని సూచించారు. భారీ విగ్రహాల నిమజ్జనానికి క్రేన్లు, ఇతర పరికరాలను సిద్ధంగా ఉంచాలన్నారు.బంధం చెరువు పూడికతీత -- బతుకమ్మ ఏర్పాట్లు: బంధం చెరువులో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ పనులను కేవలం వినాయక నిమజ్జనానికే కాకుండా, రాబోయే బతుకమ్మ వేడుకలను కూడా దృష్టిలో ఉంచుకుని శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు. మండపాలకు ఉచిత విద్యుత్తు ఞ పారిశుద్ధ్యం: నగరంలో ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్తు సరఫరా అయ్యేలా చూడాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు వైరింగ్ తనిఖీలు చేపట్టాలని సూచించారు. మండపాల పరిసరాల్లో జీడబ్ల్యూఎంసీ (+ఔవీజ) సిబ్బంది నిరంతరం పారిశుద్ధ్య పనులు, చెత్త తొలగింపు, తాగునీటి సౌకర్యం పర్యవేక్షించాలని కోరారు. శాఖల సమన్వయం ఞ ట్రాఫిక్ మళ్లింపు: పోలీస్, ట్రాఫిక్, మున్సిపల్, విద్యుత్, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రధాన రహదారుల్లో రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుని ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రార్థనా మందిరాలు, పాఠశాలల సమీపంలో శబ్ద కాలుష్యం లేకుండా మైకుల వాడకంపై నిబంధనలు పాటించేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఈవీ శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ అబూబకర్, అదనపు కలెక్టర్ రవి, జీడబ్ల్యూఎంసీ, టౌన్ ప్లానింగ్, పోలీస్, విద్యుత్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వినాయక ఆగమన ఉత్సవంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ



వరంగల్, సెప్టెంబర్ 10(పవర్ న్యూస్ ):

శ్రీ చత్రపతి శివాజీ అసోసియేషన్ అధ్యక్షులు కరిమాబాద్ మండల అధ్యక్షుడు బోరిగం నాగరాజు ఆధ్వర్యంలో రాబోవు వినాయక చవితిని పురస్కరించుకొని గురువారం వినాయక ఆగమనం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు త్రిలోక్,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బైర నాగరాజు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మాదాసు రాజు,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నే రవీందర్,39 వ డివిజన్ నాయకులు ఇమ్మడి శెట్టి రాజు, భూపతి,సునీల్, రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు తల్లి మృతి పట్ల విష్ణు వర్ధన్ రెడ్డి సంతాపం

### మృతుల కుటుంబాలను పరామర్శించి నివాళులర్పించిన యువ నాయకులు



(వరంగల్ -- పవర్):

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అంబేద్కర్ రాజు గారి మాతృమూర్తి అనారోగ్యంతో కన్నుమూశారన్న వార్త తెలిసి రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు శ్రీ విష్ణు వర్ధన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం రోజున ఆయన అంబేద్కర్ రాజు గారి నివాసానికి స్వయంగా చేరుకుని, వారి మాతృమూర్తి పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.సిలువేరు కృపాకరం పార్థివదేహానికి నివాళులు: అనంతరం వరంగల్ లేబర్ కాలనీకి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీ సిలువేరు కృపాకరం గారు మృతి చెందిన విషయం తెలుసుకున్న విష్ణు వర్ధన్ రెడ్డి, తక్షణమే అక్కడికి చేరుకుని ఆయన భౌతికకాయాన్ని సందర్శించి అంజలి ఘటించారు.ఆత్మశాంతికి ప్రార్థన: మరణించిన నాయకుల పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబాలకు ఈ తీరని లోటును, విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని, శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఈ సందర్భంగా విష్ణు వర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో విష్ణు వర్ధన్ రెడ్డి వెంట స్థానిక కాంగ్రెస్ డివిజన్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులనే పూజిద్దాం

### – పర్యావరణాన్ని పరిరక్షిద్దాం: కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి

### 'మట్టి గణపతి' ప్రచార గోడ పత్రికను ఆవిష్కరించిన కుడా చైర్‌పర్సన్



(హనుమకొండ -- పవర్):

వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (KUDA) చైర్‌పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జీడబ్ల్యూఎంసీ మాజీ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మట్టి గణపతులను పూజించాలని కోరుతూ ప్రత్యేకంగా రూపొందించిన ప్రచార గోడ పత్రిక (పోస్టర్)ను హనుమకొండలోని 'కుడా' కార్యాలయంలో ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమై పర్యావరణానికి తీవ్ర విఘాతం కలుగుతుందన్నారు. ప్రతి ఇంటా, మండపాల్లో మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించి పండుగను పర్యావరణహితంగా జరుపుకోవాలని సూచించారు.పాల్గొన్న ముఖ్య అధికారులు: ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రియాంక, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి, ఈఈ భీమ్ రావు, ఏపీఓలు శశికళ, శంకర్ నాయక్, డీఈ రఘునంద్, హార్టికల్చర్ అధికారి ఆసిఫ్ అలీలతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పోచమ్మ మైదాన్ శ్రీ పోచమ్మ ఆలయంలో 'కుడా' చైర్‌పర్సన్ గుండు సుధారాణి ప్రత్యేక పూజలు

(వరంగల్ -- పవర్):

వరంగల్ లోని ప్రసిద్ధ పోచమ్మ మైదాన్ లో ఉన్న శ్రీ పోచమ్మ దేవాలయంలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (ఖఖణూ) చైర్‌పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జీడబ్ల్యూఎంసీ మాజీ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి గారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం రోజున ఆలయానికి చేరుకున్న గుండు సుధారాణి గారికి ఆలయ అర్చకులు, నిర్వాహకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం సుధారాణి గారు ప్రత్యేక అర్చనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలందరి శ్రేయస్సుకై ప్రార్థన: ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలతో పాటు ఓరుగల్లు ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ నిరుపేదలపై ఉండాలని పూజలు చేసినట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో సందడి: పూజా కార్యక్రమాల్లో భాగంగా అమ్మవారికి నివేదనలు అర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కుడా అధికారులు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిని కలిస్తే తప్పేంటి.. మేమిద్దరం తిట్టుకోవాలని చూస్తున్నారు: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

హైదరాబాద్, పవర్ న్యూస్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తన భేటీపై సాగుతున్న ప్రచారానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెరదించారు. ముఖ్యమంత్రి, తాను ఎప్పుడూ కలహించుకోవాలని కొందరు కోరుకుంటున్నారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధికి, నిధుల మంజూరు కోసం ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని కలవడంలో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి పనుల నిమిత్తం వారిని కలవడం అనివార్యమని, దీనికి రాజకీయ అర్థాలు ఆపాదించవద్దని కోరారు. ముఖ్యమంత్రితో తనకు అభిప్రాయ భేదాలు ఉన్న మాట వాస్తవమేనని, అయితే అవి సహజమైనవని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పదవి కోసం తాను ముఖ్యమంత్రికి లొంగిపోయినట్లు కొందరు, ఇద్దరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయని మరికొందరు చేస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. "ముఖ్యమంత్రిని కలిస్తే లొంగిపోయినట్లు, కలవకపోతే దూరం పెరిగినట్లు రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. నేను, సీఎం ఘర్షణ పడాలని కొందరు ఆశిస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి పదవుల విస్తరణ అంశం పూర్తిగా పార్టీ అధిష్ఠానం పరిధిలోనిదని, గతంలో తనకు మంత్రి పదవి ఇస్తామని హామీ లభించినట్లు రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు. అధిష్ఠానం తీసుకునే ఏ నిర్ణయానికైనా తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. కొండా సురేఖ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరించిన తీరులో ఎలాంటి తప్పు లేదని, ఆయన అధిష్ఠానానికి సరైన సమాచారాన్నే అందించారని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో భిన్నమైన అభిప్రాయాలు ఉండటం సహజమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం స్వల్ప మొత్తమేమీ కాదని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

# We Will Not Tolerate Irresponsible Remarks Against CM Revanth Reddy – KTR Must Watch His Words

**Dr. Perumandla Ramakrishna**



**Hanamkonda, September 10:** Senior Congress leader and Chairman of Ramakrishna Charitable Trust, Dr. Perumandla Ramakrishna, strongly condemned the inappropriate remarks being made by KTR and Harish Rao against Chief Minister A. Revanth Reddy, both inside the Assembly and outside.He said that as former ministers, KTR and Harish Rao should respect constitutional values and democratic traditions and watch their language while speaking about the Chief Minister.He further said that following the political language and conduct associated with the KCR family and attempting to create unrest in the state is not appropriate.The people are closely observing everything. KTR and Harish Rao should change their conduct and speak with dignity. Otherwise, the Congress cadre will respond strongly through democratic means, Dr. Ramakrishna said.

## వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ప్రముఖులు

**తెలంగాణ సమాజానికి ఐలమ్మ పోరాట పటిమ ఆదర్శనీయం: కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి**

(హనుమకొండ - పవర్):



వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని న్యూ శాయంపేట జంక్షన్‌లోని ఆమె విగ్రహానికి కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (ఖఖణూ) చైర్‌పర్సన్, మాజీ రాజ్యసభ సభ్యురాలు, జీడబ్ల్యూఎంసీ మాజీ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్, డాక్టర్ సత్య శారదలతో కలిసి ఆమె ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం నాయకులు, అధికారులు చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో చూపిన ధైర్యసాహసాలను, ఆమె త్యాగనిరతిని స్మరించుకున్నారు. భూమి, భుక్తి, వెట్టిచాకిరీ విముక్తి కోసం ఐలమ్మ జరిపిన పోరాటం నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు.

పాల్గొన్న అధికారులు, నాయకులు: ఈ నివాళి కార్యక్రమంలో వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు ఎన్. రవి, వై.వి. గణేష్, ఎల్. కిషోర్ కుమార్, వరంగల్ ఆర్డీవో సుమ, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. మున్సిపల్, బీసీ సంక్షేమ శాఖల సిబ్బంది: బీసీ సంక్షేమ శాఖ అధికారులు పుష్పలత, లక్ష్మణ్, మత్స్య శాఖ అధికారి శ్రీపతి, డాక్టర్ మధుచందర్, మాజీ ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, మాజీ కార్పొరేటర్ చీకటి ఆనంద్, మున్సిపల్, కుడా మరియు ఇతర శాఖల అధికారులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నకిలీ బంగారం తాకట్టు పత్రాలతో మోసం

**ఇద్దరు నిందితుల అరెస్ట్ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్.**

హన్మకొండ, పవర్ :




నకిలీ బంగారం తాకట్టు పత్రాన్ని సృష్టించి, వాస్తవంగా బంగారం తాకట్టు లేకపోయినా ఉన్నట్లు నమ్మించి గోల్డ్ ఫైనాన్స్ కంపెనీ నుంచి రూ.59.30 లక్షలు మోసం చేసిన కేసులో ఇద్దరు నిందితులను హనుమకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఎలిమి సంతోష్ (37), శ్రీమాన్ కో–ఆపరేటివ్ క్రెడిట్ యూనియన్ చైర్మన్ మరియు సీఈఓ, వడ్డేపల్లి రంజిత్ (39), వ్యాపారి ఉన్నారు. పోలీసుల విచారణలో, ఇద్దరూ కలిసి కుట్ర పన్ని రంజిత్‌కు చెందిన సుమారు 640 గ్రాముల బంగారం, శ్రీమాన్ కో–ఆపరేటివ్ క్రెడిట్ యూనియన్‌లో తాకట్టు ఉన్నట్లు చూపిస్తూ నకిలీ ప్లెడ్జ్ రసీదు తయారు చేసినట్లు వెల్లడైంది. ఆ నకిలీ పత్రాన్ని నిజమైనదిగా నమ్మించిన నిందితులు, బంగారాన్ని ప్రత్యక్షంగా పరిశీలించకుండానే గోల్డ్ ఫైనాన్స్ కంపెనీ ప్రతినిధి తన బ్యాంక్ నుంచి ఆర్టీజీఎస్ ద్వారా రూ.59,30,000/– లిలిను శ్రీమాన్ కో–ఆపరేటివ్ క్రెడిట్ యూనియన్ ఖాతాకు బదిలీ చేసినారని పోలీసులు తెలిపారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేస్తామని గోల్డ్ కంపెనీ ప్రతినిధులు హెచ్చరించడంతో, ఖాతాలోని నగదును ఇతర అవసరాలకు మళ్లించినట్లు విచారణలో వెల్లడైంది. .కేసు దర్యాప్తులో నిందితుల మొబైల్ ఫోన్‌లు మరియు ప్లెడ్జ్ కాపీ ని స్వాధీనం చేసుకుని, ఇద్దరినీ అరెస్ట్ చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ మోసంలో మరెవరైనా ప్రమేయం ఉందా, ఇదే తరహాలో ఇతర గోల్డ్ ఫైనాన్స్ సంస్థలను మోసం చేశారా అనే కోణాల్లో కూడా విచారణ జరుగుతోంది.

హనుమకొండ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూగోల్డ్ ఫైనాన్స్ సంస్థలు, బ్యాంకులు మరియు ప్రజలు నకిలీ తాకట్టు పత్రాలను నమ్మకుండా, తాకట్టు పెట్టిన బంగారం వాస్తవంగా ఉందా లేదా అనే విషయాన్ని ప్రత్యక్షంగా ధృవీకరించుకున్న తర్వాతే ఆర్థిక లావాదేవీలు నిర్వహించాలని పోలీస్ లు సూచించారు.

# తెలంగాణ సాయుధ పోరాట విప్లవ జ్యోతి వీరనారి చాకలి ఐలమ్మ

### చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

### భూమి కోసం, ఆత్మగౌరవం కోసం సాగిన తొలి పోరు నేటి తరానికి స్ఫూర్తిదాయకం



(వరంగల్ -- పవర్):
తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ పోరాట పటిమ నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కొనియాడారు. వీరనారి చాకలి ఐలమ్మ సంస్మరణ సందర్భంగా ఆమె జీవిత విశేషాలను, చారిత్రాత్మక పోరాటాన్ని స్మరించుకుంటూ ఆయన పలు ముఖ్య విషయాలను వివరించారు.?బాల్యం మరియు నేపథ్యం: ఉమ్మడి వరంగల్ జిల్లా క్రిష్టాపురం గ్రామంలో ఒక సాధారణ రజక (చాకలి) కుటుంబంలో జన్మించిన ఐలమ్మకు పాలకుర్తికి చెందిన చిట్యాల నర్సయ్యతో చిన్నతనంలోనే వివాహమైంది. వీరికి ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. కులవృత్తి చేసుకుంటూనే, పాలకుర్తిలో మల్లంపల్లి కొండలరావు అనే భూస్వామి వద్ద 4 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని ఎంతో కష్టపడి సాగు చేశారు.?తొలి భూ పోరాటం -- ధీరత్వం: ఐలమ్మ కష్టపడి పండించిన పంటను చూసి ఓర్వలేని స్థానిక జమీందార్, విస్నూర్ దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి, ఆ భూమిని లాక్కోవాలని చూశాడు. అయితే ఐలమ్మ ఆ భూస్వామికి తలవంచక, కొంగు నడుముకు చుట్టి, రోకలి బండ పట్టి వీరోచితంగా ఎదుర్కొంది.?ఆంధ్రమహాసభ, కమ్యూనిస్టుల మద్దతు: ఐలమ్మ ధైర్యాన్ని చూసి ఆంధ్రమహాసభ, కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలు ఆమెకు అండగా నిలిచి దేశ్‌ముఖ్ రౌడీలను తరిమికొట్టారు. ఐలమ్మ పండించిన వరి ధాన్యాన్ని ఆమె ఇంటికి సురక్షితంగా చేర్చారు. ఈ ఘటనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో "తొలి భూ పోరాటం"గా చరిత్రలో నిలిచిపోయిందని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ గుర్తుచేశారు.?నిజాం, రజాకార్లపై తిరుగుబాటు: భూస్వాములకు వ్యతిరేకంగా సాగిన ఐలమ్మ పోరాటం, కాలక్రమేణా నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా మారిన సాయుధ పోరాటానికి పెద్ద ప్రేరణగా నిలిచింది. దొరల గూండాలు ఆమె ఇంటిని తగలబెట్టి, కుటుంబ సభ్యులపై దాడులు చేసినప్పటికీ ఆమె లొంగలేదు.
?బహుజన ఆత్మగౌరవ ప్రతీక: "ఈ భూమి నాది.. పండించిన పంట నాది.. తీసుకెళ్లడానికి దొర ఎవ్వడు?" అంటూ ఐలమ్మ గర్జించిన తీరు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఐలమ్మ పోరాటం కేవలం భూమి కోసం మాత్రమే కాదని, అది బహుజనుల ఆత్మగౌరవం మరియు మహిళా శక్తి నిరూపణ కోసం జరిగిన మహోజ్వల పోరాటమని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పేర్కొన్నారు.మహానేత చాకలి ఐలమ్మ చూపిన పోరాట బాటలో నడుస్తూ, సమాజంలో బలహీన వర్గాల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు.

# అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేస్తే తక్షణ అరెస్ట్

## భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ హెచ్చరిక

### శాంతిభద్రతలు, ప్రజారోగ్య పరిరక్షణకే ప్రాధాన్యత -- భూపాలపల్లి జిల్లా ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి




(భూపాలపల్లి -- పవర్):
నిబంధనలకు విరుద్ధంగా, ముందస్తు పోలీసు అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ గారు తీవ్రంగా హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, శబ్ద కాలుష్య నివారణ మరియు ప్రజల ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని భూపాలపల్లి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన ప్రచారాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గారు మాట్లాడుతూ.. భూపాలపల్లి జిల్లా ప్రజలకు, యువతకు, ఉత్సవ కమిటీ నిర్వాహకులకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. వినాయక చవితి వేడుకలు, ఇతర కార్యక్రమాల సందర్భంగా అధిక శబ్దాలతో డీజేలు ఏర్పాటు చేయడం వల్ల చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు తీవ్ర తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని స్పష్టం చేశారు.తక్షణ అరెస్ట్: పోలీసుల అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్స్ నిర్వహిస్తే నిర్వాహకులతో పాటు బాధ్యులైన వారిని తక్షణమే అరెస్ట్ చేయడం జరుగుతుంది.
ఀజీ స్పీకర్లు ఴ వాహనాలు స్వాధీనం: నిబంధనలు పాటించని వారి డీజే స్పీకర్లను, సౌండ్ సిస్టమ్‌ను మరియు వాటిని రవాణా చేసే డిసిఎం, ట్రక్కులు తదితర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకుంటారు.కోర్టులో కేసులు నమోదు: చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కోర్టులో క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. "విజయవంతంగా, ప్రశాంత వాతావర ఀంలో పండుగలు జరుపుకోండి.. నిబం ధనలు ఉల్లంఘించి చట్టపరమైన చర్యలకు గురికావద్దు" అని ఎస్పీ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా లేదా డీజే నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 112 కు లేదా స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ప్రశాంతమైన, సురక్షితమైన భూపాలపల్లి జిల్లా నిర్మాణంలో ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

**పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**

# అనుమతి లేకుండా డీజేలు ఏర్పాటు చేస్తే తక్షణ అరెస్ట్

### ఆత్మకూర్ సీఐ బాబులాల్ హెచ్చరిక

### శాంతిభద్రతలు, ప్రజారోగ్య పరిరక్షణకే ప్రాధాన్యత -- 'సేఫ్ ఆత్మకూర్' మన అందరి బాధ్యత




(ఆత్మకూర్ -- పవర్):
నిబంధనలకు విరుద్ధంగా, ముందస్తు అనుమతి లేకుండా డీజే సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆత్మకూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్ గారు స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ, శబ్ద కాలుష్య నివారణ మరియు ప్రజల ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని "సేఫ్ ఆత్మకూర్" లక్ష్యంగా ఆత్మకూర్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ బాబులాల్ గారు మాట్లాడుతూ.. ఆత్మకూర్ మండలంలో ఉన్న ప్రతి ఒక్కరికీ విన్నపం చేస్తూ, సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, అధిక శబ్దాలతో చిన్న పిల్లలు, వృద్ధులు మరియు రోగులను ఇబ్బందులకు గురిచేసే డీజేల నిర్వహణ చట్టరీత్యా తీవ్రమైన నేరమని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి దాక్షిణ్యం లేకుండా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తక్షణ అరెస్ట్ ఴ జైలు శిక్ష: పోలీసు ముందస్తు అనుమతి లేకుండా డీజే నిర్వహిస్తే నిర్వాహకులతో పాటు బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి, కేసు నమోదు ద్వారా జైలుకు పంపడం జరుగుతుంది.వాహనాలు, స్పీకర్ల సీజ్: నిబంధనలు పాటించని వారి డీజే స్పీకర్లు, సౌండ్ సిస్టమ్స్ మరియు వాటిని రవాణా చేసే వాహనాలను పోలీసులు తక్షణమే స్వాధీనం చేసుకుంటారు.కోర్టులో క్రిమినల్ కేసులు: ఉల్లంఘనదారులపై చట్ట ప్రకారం కోర్టులో క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. "మీ ఆనందం కోసం సమాజ శాంతిని, ఇతరుల ప్రశాంతతను భంగం చేయవద్దు" అని సీఐ బాబులాల్ గారు విజ్ఞప్తి చేశారు. గ్రామాలు, పట్టణాల్లో ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా లేదా డీజే నిబంధనల ఉల్లంఘనలు జరిగినా వెంటనే డయల్ 112 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఆత్మకూర్ ప్రాంతాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా ఉంచేందుకు మండలంలోని ప్రజలు, యువత, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు యంత్రాంగానికి పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.

**పవర్ దినపత్రిక డిస్ట్రిక్ట్ స్టాఫ్ రిపోర్టర్, ఇర్సడ్ల వంశీకృష్ణ**



# రణబలి టీజర్ రిలీజ్

• విజయ్ దేవరకొండ నటన అదుర్స్

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా తెరకెక్కుతున్న సినిమా రణబాలి. మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమాలో హాలీవుడ్ నటుడు, మమ్మీ ఫేమ్ ఆర్నాల్డ్ వోస్లూ నెగటివ్ రోల్ లో కనిపించబోతున్నారు. ఇప్పటికే ఈ సినిమా గ్లింప్స్, రిలీజ్ డేట్ అంచనాలు పెంచారు..ఈ టీజర్ చూస్తుంటే 1870 ల కాలంలో రాయలసీమలో కరువు, అక్కడ బ్రిటిష్ వాళ్ళు ఆహారం కోసం ప్రజల నుంచి దోచుకోవడం, ప్రజలను చిత్ర హింసలు పెట్టడం, ఎదిరించిన రణబాలి అనే వ్యక్తి వచ్చి పోరాటం చేయడం.. వంటి అంశాలతో చూపించారు. టీజర్ అయితే అదిరిపోయింది. మరి సినిమా ఎలా ఉంటుందో చూడాలి. ఈ టీజర్ తో సినిమాపై మరిన్ని అంచనాలు పెరిగాయి





# కవర్‌పేజీపై సమంత

## కొత్త మార్పు కోసం ఎదురుచూపులు..!

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాలకు కొంత విరామం తీసుకుని వ్యక్తిగత జీవితంపై దృష్టి సారిస్తున్నారు. తాజాగా 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' మ్యాగజైన్ కవర్‌పై మెరిసిన ఆమె.. స్టైలిష్ ఫొటోషూట్‌తో అభిమానులను ఆకట్టుకున్నారు. మ్యాగజైన్ కవర్ కోసం సమంత చేసిన ఫొటోషూట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆఫ్‌షోల్డర్ గౌను, ఫ్లోరల్ రఫుల్స్ డిజైన్‌లో ఆమె స్టైలిష్‌గా కనిపించారు. మెరిసే చెవిపోగులు, మెటాలిక్ హీల్స్‌తో రాయల్ లుక్‌లో ఇచ్చిన పోజులు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆమె స్టైలిష్ స్టిల్స్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజా ఇంటర్వ్యూలో సమంత తన జీవితంలో చోటుచేసుకుంటున్న కొత్త మార్పులపై ఆసక్తికరంగా స్పందించారు. జీవితంలో రాబోయే కొత్త మార్పులు, కొత్త బాధ్యతలను స్వీకరించేందుకు తాను పూర్తిగా సిద్ధంగా ఉన్నానని, ఆ కొత్త అధ్యాయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపారు. సమంత వ్యాఖ్యలు ఆమె జీవితంలో కొత్త అనుభవాలను స్వీకరించేందుకు సిద్ధమవుతున్నారనే ఆసక్తిని కలిగిస్తున్నాయి. ప్రస్తుతం ఆమె ఫొటోషూట్‌కు సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.






# చీరలో విష్ణుప్రియ హొయలు

యాంకర్, నటి విష్ణుప్రియ తన తాజా ఫొటోలతో సోషల్ మీడియాలో సందడి చేస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆమె ఎప్పటికప్పుడు తన ఫొటోలు, వీడియోలను అభిమానులతో పంచుకుంటూ ఆకట్టుకుంటుంటారు. తాజాగా చీరకట్టులో దిగిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. సంప్రదాయ వస్త్రధారణకు స్టైలిష్ టచ్ జోడించిన విష్ణుప్రియ.. తన లుక్‌తో ఆకట్టుకున్నారు. చీరలో మరింత అందంగా కనిపిస్తున్నారంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె షేర్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# చీరకట్టులో వైష్ణవి చైతన్య..!

## ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో స్పెషల్ అట్రాక్షన్

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటించిన 'ఎపిక్' చిత్రం ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. తాజాగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో ఆనంద్ దేవరకొండతో పాటు హీరోయిన్ వైష్ణవి చైతన్య సందడి చేశారు. ఈ వేడుకకు వైష్ణవి చైతన్య చీరకట్టులో హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ లుక్‌లో కనిపించిన ఆమె అభిమానులను ఆకట్టుకున్నారు. చీరలో వైష్ణవి ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. ఇప్పటికే 'ఎపిక్'పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. 'బేబీ' తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య కాంబినేషన్‌పై ఉన్న క్రేజ్ కూడా సినిమాకు ప్లస్‌గా మారింది. ఈ నెల 11న థియేటర్లలోకి రానున్న ఈ చిత్రం ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి.



# శ్రీనిధి శెట్టి నైట్ లుక్..

## క్యూట్ లుక్స్‌తో ఆకట్టుకుంటున్న భామ

హీరోయిన్ శ్రీనిధి శెట్టి తాజాగా నైట్ డ్రెస్‌లో ఉన్న తన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. సింపుల్ లుక్‌లో క్యూట్ ఫోజులతో కనిపించిన ఆమె అభిమానులను ఆకట్టుకుంటోంది. దీంతో శ్రీనిధి శెట్టి షేర్ చేసిన ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు చేస్తూ ఫొటోలను తెగ షేర్ చేస్తున్నారు.